ప్రజాశక్తి

మంగళవారం 27 మే 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

కొత్త కార్డులకు తొలగని అడ్డంకులు

మార్పు చేర్పులకు సాంకేతిక సమస్యలు - గతంలో దరఖాస్తు చేసిన వారిపై అస్పష్టత

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల నమోదు, కార్డుల్లో మార్పులు, చేర్పులకు ప్రయత్నిస్తున్న ప్రజలకు పలు సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారాయి. కొత్త రేషన్ కార్డుల నమోదు ప్రక్రియ ఈనెల 8వ తేదీన ప్రారంభమైనా మొదటి వారం అంతా చాలాచోట్ల సర్వర్ సమస్యతో ఎక్కువ దరఖాస్తులు నమోదు కాలేదు. అనేక సందేహాలతో దరఖాస్తుదారులను రోజుల తరబడి సచివాలయ ఉద్యోగులు తిప్పుతున్నారు. ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి అధికారులు ఆమోదంతో కూడిన నంబరు కేటాయించారు. ఈ దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటారా లేక మళ్లీ దరఖాస్తు చేయాలా? అనే అంశంపై సచివాలయం సిబ్బంది, తహశీల్దార్లు స్పష్టతివ్వడం లేదు. దీంతో గతంలో దరఖాస్తు చేసిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా 2023 డిసెంబరు వరకు నమోదు చేసుకున్న వారి సంఖ్య దాదాపు 85 వేల వరకు ఉంది. ఏడాదిన్నరైనా వీరి దరఖాస్తులకు మోక్షం లేదు. ఆ దరఖాస్తులను పరిగణలోకి తీసుకోబోమని తిరిగి దరఖాస్తు చేసుకోమని చెప్పడం లేదు. మీరు గతంలో దరఖాస్తు చేసినట్టు ఇప్పుడు దరఖాస్తు అప్‌లోడ్ అవ్వదని సచివాలయం అధికారులు చెబుతున్నారు. అయితే వీటిని పరిగణలోకి తీసుకోవాలో లేదో తమకు ఆదేశాలు రాలేదని తహశీల్దార్లు చెబుతున్నారు.

కార్డులో మార్పులకు చేర్పులకు కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వస్తున్నాయి. పేర్ల తొలగింపునకు సిబ్బంది ప్రజలను బాగా ఇబ్బంది పెడుతున్నారు. కార్డులో పేరు తొలగింపునకు డెత్ సర్టిఫికెట్ తప్పనిసరి అంటున్నారు. పేరు జత చేయాలంటే ఆధార్‌తో సంబంధిత కుటుంబ సభ్యులకు అనుసంధానం ఉన్నట్టు ధ్రువీకరణ ఉండాలి. గతంలో చేసిన మ్యాపింగ్ సమస్య వల్ల కూడా ఎవరికి తొలగించాలన్న, ఎవరిని జత చేయాలన్నా తప్పనిసరిగా జాయింట్ కలెక్టర్ లాగిన్‌లోనే సరిచేయాలంటున్నారు. ప్రభుత్వం మాత్రం ఈ అధికారం తహశీల్దార్లకు ఇచ్చామంటున్నా వారు ఇంకా నిర్ణయం తీసుకోవడం లేదు. వివాహ ధ్రువీకరణ పత్రాలు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. కొత్తగా పెళ్లయిన వారికి ఆధార్ కార్డులో భర్త పేరు నమోదు చేసుకుని ఉండాలంటున్నారు. కానీ పెళ్లి ఆధార్‌లో మార్పునకు 2లో

గుంటూరులో ధర్నా చేస్తున్న వివిధ కార్మిక, ప్రజా సంఘాలు

'ఉక్కు' కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలి

తొలగింపునకు గురైన కాంట్రాక్టు కార్మికులకు మద్దతుగా ధర్నాలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ అఖిల భారత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు, పల్నాడు కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. గుంటూరులో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకష్ణమూర్తి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, ఐఎఫ్‌టియు (న్యూ) జిల్లా నాయకులు కూరపాటి కోటయ్య మాట్లాడగా నరసరావుపేట ధర్నాలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఎఐటియుసి పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ నుంచి అక్రమంగా 2లో

నరసరావుపేటలో నిరసన

బాధితులతో మాట్లాడుతున్న మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజల సంతృప్త స్థాయి 40-50 శాతమే

- దీన్ని 70, 80 శాతానికి పెంచాలి
- కలెక్టరేట్ గ్రీవెన్స్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు

గ్రీవెన్స్‌లో ప్రజలు ఇచ్చే అర్జీలను వందశాతం పరిష్కరించి, ప్రజల సంతృప్త స్థాయిని గణనీయంగా పెంచాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం గుంటూరు కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని మంత్రి పెమ్మసాని సందర్శించి, అర్జీల స్వీకరణ, పరిష్కారం తీరును పరిశీలించారు. పలువురు బాధితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారుల్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వివిధ మండలాల్లో అర్జీల పరిష్కారం తక్కువగా ఉందన్నారు. ప్రజల సంతృప్త స్థాయి 40 నుండి 50 శాతమే 2లో

కౌల్దార్లకు అన్నదాత సుఖీభవ అందేనా?

జాబితాల రూపకల్పనలో అధికారులు నిమగ్నం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అన్నదాత సుఖీభవ పథకంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. అర్హుల జాబితాల రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. రెండ్రోజుల్లో జాబితాలను సిద్ధం చేయాలని ప్రభుత్వం జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులకు నిర్దేశించింది. గతంలో రైతు భరోసా, పిఎం కిసాన్‌లో ఉన్న రైతులందరికి ఈసారి అన్నదాత సుఖీభవ వర్తిస్తుందా లేదా అన్న అంశంపై గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేస్తామని ప్రభుత్వం అధికారులకు సూచన ప్రాయంగా తెలియజేసింది. ఈ మేరకు కౌలురైతుల జాబితాలను సిద్ధం చేయాలని నిర్ణయించింది. అయితే ఈఏడాది ఇంత వరకు వ్యవసాయ సీజన్ ప్రారంభం కాకపోవడంతో చాలా గ్రామాల్లో కౌలు రైతుల నిర్ధారణ జరగలేదు. 2024-25 వ్యవసాయ సంవత్సరంలో సిసిఆర్‌సిలు పొందిన వారినే పరిశీలిస్తున్నారు. సిసిఆర్‌సిలు లేకపోవడం వల్ల 90 శాతం మందికి గత ప్రభుత్వ హయంలో రైతు భరోసా,పిఎంకిసాన్ రాలేదు. అంతేగాక కౌలురైతుల్లో కూడా అగ్ర కులాలకు చెందిన కౌలు రైతులకు ఈపథకం వర్తింప చేయలేదు. దీంతో చాలా మంది కౌలు రైతులు నష్టపోయారు. ఈసారి కొన్ని నిబంధనలు సడలించి అన్నదాత సుఖీభవ వర్తింప చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. గత ప్రభుత్వం భూయజమాని సంతకంతోనే కౌలు రైతులకు సాగు ధృవీకరణపత్రం (సిసిఆర్‌సి)లు ఇవ్వాలని నిర్ణయించింది.

2019లో వైసిపి ప్రభుత్వం రూపొందించిన కౌల్దార్ల చట్టాన్ని రద్దు చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పినా ఇంకా ఆ ప్రక్రియ ప్రారంభం కాలేదు.ఈ చట్టానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి వత్తిడిలు ఉన్న నేపథ్యంలో చట్టంలో మార్పులు చేయకుండానే రైతులకు మేలు చేసేలా నిబంధనలు సడలించాలని మౌఖికంగా 2లో

కొన్నేళ్లుగా అవినీతికి కొమ్ము

- మున్సిపల్ నిధుల దారిమళ్లింపుపై నామమాత్రపు చర్యలు
- కీలక సూత్రదారులను తేల్చకపోవడంపై అనుమానాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నకిలీ రసీదు

Chilakaluripet Municipality

RECEIPT

Receipt No:	
Payee Name:	
Address:	CH PET
Narration:	
Details of the receipt:	Service Name:
Receipt amount (Rs):	100.00
Received a sum of Rs. 100.00 (Rupees One Hundred Only) through cash	
Collected by:	D.Ramesh Babu

'Asking Bribe? Call 14400'

'ఎవరైనా లంచం అడిగిన అవినీతికి పాలుపడిన టోల్ ఫ్రీ నెంబర్ 14400 కు ఫిర్యాదు చేయండి'.

మున్సిపాల్టీలో ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి నకిలీ రసీదులతో రూ.లక్షల్లో దోచిన వైనం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే దీనిపై నేటికీ సరైన చర్యల్లేవని, కీలకమైన అక్రమార్కులను కాపాడే యత్నాలు కొనసాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. 2019లో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా చేరిన ఇక్కుర్తి గంగాభవాని మున్సిపల్ క్యాష్ కౌంటర్లో నగదును కొన్నేళ్లపాటు పక్కదారి పట్టించారు. 2023లో సాధారణ ఆడిట్లో నకిలీ రశీదు కంటపడటంతో అధికారులు విచారణ చేపట్టి రూ.34.34 లక్షలు పక్కదారి పట్టినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఆమెను ఉద్యోగం నుండి తొలగించి రూ.12.94 లక్షల రికవరితో సరిపెట్టారు. అయితే ఇది ఒక్క ఉద్యోగి పని మాత్రమే అయి ఉండదని, ఆమెకు సహకరించిన వారు ఎవరో సమగ్రంగా విచారణ చేయాలని అప్పట్లో డిమాండ్లు వచ్చినా పట్టించుకోలేదు. కనీసం కేసైనా నమోదు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విషయం మున్సిపల్ డైరెక్టర్ దృష్టికెళ్లడంతో గతంలో ఇక్కడ కమిషనర్లుగా పనిచేసిన సిహెచ్.గోవిందరావు, రవీంద్ర, మేనేజర్లుగా పనిచేసిన విజయలక్ష్మి, సగీనాసుల్తానా, పలువురు ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లపై సస్పెన్షన్ వేటు పడింది. గంగాభవానీపై 2లో

మీడియాతో మాట్లాడుతున్న ఏపీ ఎంసీప నాయకులు

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమ్మె విరమణ

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రితో చర్చలు సఫలం

ప్రజాశక్తి - మంగళగిరి

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ ఇపీఎఫ్ఓ పునరుద్ధరణ చేయాలని, ఎఫ్ఆర్ఎస్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఏపీఎంసీప ఆధ్వర్యంలో గత నెల 15వ తారీకు నుండి చేపట్టిన 27 రోజుల సమ్మెను విర మించి సోమవారం విధుల్లో చేరటం జరిగిందని ఏపీఎంసీప కృష్ణాజిల్లా అధ్యక్షులు ఎన్ నిరంజన్ తెలిపారు. సోమవారం సాయంత్రం మంగళగిరి ఆటోనగర్ లోని ఏపీఐఐసీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నిరంజన్ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యదేవ కుమార్ యాదవ్ తో జరిగిన చర్చలు సఫలీకృతం కావటం, మా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో సమ్మె విరమించటం జరిగిందన్నారు. సోమవారం నుండి సిహెచ్వోలు విధుల్లో చేరుతున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం మాకు రావలసిన 8 నెలల జీతాల బకాయిలలో 6 నెలల జీతాలను చెల్లిస్తామని చెప్పిన హామీని వెంటనే నిలుపు నిలుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 27 రోజుల సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా 10,032 మంది సభ్యులు పాల్గొన్నారు. వారి పోరాటానికి సహకరించిన అన్ని ఉద్యోగ సంఘాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మీడియా సమావేశంలో ఏపీ ఎంసీప సెక్రెటరీ సందీప్, కోఆర్డినేటర్ వినోద్ నాయక్, గుంటూరు జిల్లా సెక్రెటరీ లింగరాజు, జ్యోత్స్న, పల్నాడు జిల్లా అధ్యక్షులు అనుపమ ఎన్టీఆర్ జిల్లా నాయకులు వర్షిని నీలిమ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న కలెవరం వాసులు

వీధి కుక్కలను నివారించండి

పిజిఆర్ఎస్‌లో సబ్ కలెక్టర్‌కి వినతి

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం ఎనిమిది అర్జీలు నమోద య్యాయి. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం కలెవరంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, ఇప్పటికే గ్రామస్తులు పలువురు కుక్క కాటుకు గురయ్యారని, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఎల్పిఓ స్వరూపరాణికి వినతిపత్రం సమర్పించారు. అలాగే రెవెన్యూ శాఖకు సంబంధించి మూడు, పోలీసు శాఖకు సంబంధించి 4, పంచాయతీరాజ్ విభాగానికి ఒక అర్జీ దాఖలైనట్లు చెప్పారు.

ఎఎన్‌యు విసి నియామకానికి కసరత్తు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్తిస్థాయి ఉప కులపతి నియామకానికి రంగం సిద్ధమైంది. గతంలో ఏఎన్యూ విసి పదవికి సెర్చ్ కమిటీ సమావేశం అయినా అనివార్య కారణాల వలన పూర్తిస్థాయి విసి నియామకం జరగలేదు. దీంతో మరో మారు ఏ ఎన్ యు విసి పదవి కోసం సెర్చ్ కమిటీ సమావేశం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సెర్చ్ కమిటీ ముగ్గురు సభ్యులతో ప్రభుత్వానికి జాబితా అంద జేసినట్లు ప్రచారం జరుగుతోంది. మద్రాస్ ఐఐటి, ఆంధ్ర యూనివర్సిటీ, స్థానిక ఆచార్యులు పేర్లు సెర్చ్ కమిటీ ప్రతిపాదనలలో ఉన్నట్లు తెలిసింది. త్వరలో ఏఎన్యూ ఇన్చార్జి పాలనకు తెర పడి పూర్తిస్థాయి నియామకం విశ్వవిద్యాలయం ప్రారంభమయ్యే లోపు జరుగుతుందని, ఏదేమైనా కొద్ది రోజుల్లో నాగార్జున యూనివర్సిటీకి పూర్తిస్థాయి విసి నియామకం జరగనున్నట్లు వర్సిటీలో ప్రచారం జరుగుతుంది.

కొత్త కార్డులకు తొలగని అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి)

ఫోటోలు, వివాహ ధ్రువపత్రం, పెళ్లి కార్డులు అధికారులు అడుతున్నారని పలువురు వాపోయారు.

రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కార్డులకు 60 వేల దరఖాస్తులు రాగా, కార్డుల్లో పేర్లు జోడింపునకు 3 లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేర్లు తొలగింపునకు 12 వేలు, చిరునామా మార్పునకు 9 వేలు, కార్డుల విభజనకు 32 వేలు దరఖాస్తులు వచ్చాయని అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటికే సచివాలయం సిబ్బంది వద్ద చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని సాంకేతిక సమస్యలతోపాటు సిబ్బందికి అనేక అదనపు బాధ్యతలు అప్పగించడం వల్ల వారు అప్‌లోడ్ చేయడానికి సమయం కేటాయించలేకపోతున్నారు. సచివాలయ సిబ్బందికి సాధారణ బాధ్యతలతో పాటు వివిధశాఖల సర్వేలను కూడా అప్పగిస్తుండటంతో కార్డుల దరఖాస్తుల పరిశీలనకు వారు తగిన సమయం కేటాయించలేకపోతున్నారని ఉద్యోగ వర్గాలు తెలిపాయి.

కొన్నేళ్లుగా అవినీతికి కొమ్ము

(మొదటి పేజీ తరువాయి)

పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై అప్పటి కమిషనర్ గోవిందరావు స్పందిస్తూ మాజీ మంత్రి విడదల రజిని, 30వ వార్డు కౌన్సిలర్ విడదల గోపి, మున్సిపల్ ఛైర్మన్ రఫానీ ఒత్తిడితో గంగాభవానిపై కఠిన చర్యలు తీసుకోలేదన్నారు.

పక్కదారి ఇలా..

మున్సిపాల్టీకి ఆస్తిపన్ను, నీటి ఛార్జీలు, షాప్ అద్దెలు, ట్రేడ్ లైసెన్సులు, ప్రకటనలు తదితర రూపాల్లో పన్నులు వస్తాయి. క్యాష్ కౌంటర్ (షరాఫ్ విభాగం) ద్వారా ఆ మొత్తాలను వసూలు చేసి రికార్డుల్లో పొందుపరచి సంబంధిత బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు. 2019లో ఔట్సోర్సింగ్ ఉద్యోగిని ఇక్కుర్తి గంగాభవానీని కలెక్షన్ కౌంటర్లో కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించారు. షరాఫ్ లాగిన్‌లో పన్నులు వసూలు చేస్తుండేవారు. ఈ క్రమంలో ఆఫ్‌లైన్ విధానంలో అద్దెల వసూలులో ఆమె చేతివాటం చూపారు. నకిలీ రశీదులు తయారు చేసి ఒక కాపీని అద్దెదారులకు, మరో కాపీని ఎ1 గుమస్తాకు ఇచ్చేవారు. ప్రతిరోజూ కలెక్షన్ కౌంటర్లో జమైన మొత్తాలు, చిట్టాలను తనిఖీ చేయాల్సిన షరాఫ్, మేనేజర్లు నాలుగేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో ఆడిట్ శాఖాధికారులు 2023 జులైలో సాధారణ తనిఖీ చేస్తుండగా ఆడిట్లో ఓ నకిలీ రశీదు కనిపించింది. అప్పుడు వ్యవహారమంతా బయటపడడంతో అప్పటి మున్సిపల్ కమిషనర్ గోవిందరావు 2022 ఏప్రిల్ నుండి 2023 జులై వరకూ రికార్డులు పరిశీలించారు. రూ.28,16,487 అవినీతి జరిగినట్లు నిర్ధారించి మున్సిపల్ శాఖ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఉన్నతాధికారులు ముగ్గురు సభ్యులతో కూడిన బృందాన్ని పంపి రికార్డులు తనిఖీ చేయించి రూ.34, 34,396 పక్కదారిపట్టి నట్లు తేల్చారు.

ప్రజల సంతృప్త స్థాయి 40-50 శాతమే

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. దీనిని కనీసం 70, 80 శాతానికి పెంచాలన్నారు. గ్రీవెన్స్‌కు వస్తున్న వారిలో అత్యధిక మంది నిరుపేదలని, వారి సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని చెప్పారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులపై అనేక రకాలుగా ఒత్తిడి ఉందని, ఇప్పుడా పరిస్థితి లేదని అన్నారు. అనంతరం గ్రీవెన్స్ కార్యాలయం బయట పలువురు బాధితులతో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రీవెన్స్ అర్జీలపై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. అర్జీలలో ఎక్కువగా భూ సంబంధిత సమస్యలే ఉంటున్నాయని, కొన్ని కోర్టు సమస్యలు, ఇంకొన్ని కుటుంబ సమస్యలు కూడా ఉన్నాయని చెప్పారు. వాటన్నింటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గుజ్జనగుండ్లకు చెందిన కృష్ణకుమారి తమకు రెండు మీటర్లు ఉన్నాయని, తమ కుమార్తె వి.రాధికకు పింఛను మంజూరు కావట్లేదని మంత్రికి వివరించారు. తమ కుమార్తె 90 శాతం వైకల్యం కలిగి ఉందని, వీల్‌చైర్‌కే పరిమితమైందని, పింఛను మంజూరు చేయాలని కోరారు. సమస్య పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి ఆదేశాలు ఇచ్చారు. అనంతరం పలువురు బాధితుల నుండి అర్జీలు స్వీకరించారు.

కౌల్దార్లకు అన్నదాత సుఖీభవ అందేనా?

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు సూచిస్తున్నారు. ఈసారి గత కొన్నేళ్లుగా కౌలు రైతులుగా గుర్తింపు పొందుతూ ప్రస్తుతం ఏ ప్రాంతంలో భూములను కౌలుకు తీసుకునిసాగు చేస్తే ఆ ప్రాంతంలో నమోదు చేస్తారు. ఈఏడాదికి సిసిఆర్‌సి లేకున్నా భూమి లేని కౌలు రైతులను వాస్తవ సాగుదారులుగా గుర్తించాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈమేరకు అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు.అయితే క్షేత్రస్థాయిలో ఎంత మంది కౌలు రైతులకు మేలు జరుగుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. మరో వైపు అన్నదాత సుఖీభవ పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోనున్నారు. కుటుంబంలో ఇద్దరి పేరున భూములు ఉంటే ఒక్కరికే అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది. ఆదాయ పన్ను చెల్లింపుదారులకు, రూ.10 వేల కంటే ఎక్కువ పింఛన్లు పొందుతున్న వారికి ఈ పథకం వర్తించదని అధికారులు తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకంతో పాటు అలాగే బియ్యం కార్డు తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పిఎం కిసాన్ రూ.6 వేలు, అన్నదాత సుఖీభవ ద్వారా రూ.14వేలు కలిపి మొత్తం ఏడాదికి రూ.20 వేలు ఇస్తారు. ఉమ్మడి జిల్లాలో 4.48 లక్షల మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులుగా ఉన్నట్టు ప్రాథమిక సమాచారాన్ని బట్టి అధికారులు చెబుతున్నారు. తుది జాబితాలు ఈనెలాఖరుకు ఖరారు చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలో కౌలు రైతులు దాదాపు 1.10 లక్షల మంది వరకు గతంలో సిసిఆర్‌సి పొందిఉన్నారు. వీరిలో ఎంత మందికి ఈపథకం వర్తింప చేస్తారన్నదీ ఉత్కంఠగా మారింది.

'ఉక్కు' కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

తొలగించిన 4,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చి, ఇప్పుడు అటువైపు కన్నెత్తి కూడా చూడట్లేదన్నారు. కేంద్రం ఆర్భాటంగా ప్రకటించిన రూ.11,400 కోట్లు కార్మికుల జీతభత్యాలకు కాకుండా పరిశ్రమ అప్పులు తీర్చడానికి ఉపయోగించటం అన్యాయమన్నారు. ప్రధాన విభాగాలను మూసి పరిశ్రమను బలహీన పరుస్తున్నారన్నారు. ఉత్పత్తి పెంపునకు తక్షణ చర్యలు చేపట్టి ఫ్యాక్టరీని అన్ని విధాలుగా బలోపేతం చేయాలన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న సమ్మెను పోలీసులతో అణిచివేయాలని చూడటం దుర్మార్గం, ఇప్పటికైనా ఆలోచించి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాల అనంతరం గ్రీవెన్స్‌లో అర్జీలు అందచేశారు. గుంటూరు ధర్నాలో సిఐటియు గుంటూరు నగర తూర్పు, పశ్చిమ ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, నగర ఉపాధ్యక్షులు ఎ.నికల్సన్, షేక్.ఖాసింవలి, ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి జి.శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు బుజ్జి, రైతుసంఘం జిల్లా నాయకులు శివాజీ, యువజన సంఘం నాయకులు జె.చైతన్య, విద్యార్థి సంఘం నాయకులు శశికుమార్, ఎం.శ్రీనివాసరావు, నరసరావుపేటలో సిఐటియు నాయకులు షేక్ సిలార్ మసూద్, రాజు, ఎఐటియుసి నాయకులు యు.రంగయ్య, సత్యనారాయణరాజు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

మహానాడుకు డేగల ప్రభాకర్ రూ.10 లక్షల విరాళం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కడపలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు టిడిపి నిర్వహించే మహానాడుకి రూ. 10 లక్షలు విరాళంగా ఇచ్చినట్లు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం తర్వాత కడపలో మహానాడు నిర్వహించడం ఇదే మొదటిసారన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి కడప వచ్చే వారికి వసతి, భోజన ఏర్పాటుల్లో ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పౌష్టికాహారం సరఫరాకు టెండర్

ప్రజాశక్తి - పెదకూరపాడు : పౌష్టికాహారం బాలామృతం సప్లై చేయటానికి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ సరళ సోమవారం తెలిపారు. నియోజకవర్గంలోని 277 అంగన్వాడి కేంద్రాలకు ప్రతినెల 700 నుంచి 1000 బస్తాల వరకు బాలామృతం సప్లై చేయవలసి ఉంటుందన్నారు. ప్యాకెట్ బరువు 2:50 కేజీలు ఉంటుందన్నారు. ఒక్కొక్క ప్యాకెట్‌కి రవాణా ఖర్చు రూ.5 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగలవారు జూన్ ఒకటవ తేదీలోపు తాళ్లూరు, పెదకూరపాడు మండలం, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో కొటేషన్ వేయవలసిందిగా కోరారు.

21వ డివిజన్‌లో సమస్యలు కోకొల్లలు

కమిషనర్, మేయర్‌కు వాస్తవ దృశ్యాలను చూపించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 21వ డివిజన్ లో అధ్వాన పారిశుధ్యం, ప్రజలకు ఎదురవుతున్న అసౌకర్యాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులకు కళ్లకు గట్టినట్టు చూపించారు. 21వ డివిజన్‌లో శానిటరీ డ్రైవ్ నిర్వహించేందుకు వచ్చిన వారికి మాధవి పలు అంశాలు వారి దృష్టికి తీసుకు వెళ్లారు. శానిటేషన్, రోడ్లు, డ్రైయిన్లు అధ్వానంగా ఉన్నాయన్న విషయాన్నిచూపారు. గత ఏడాది కాలంగా తాము ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఎలాంటి మార్పు రాలేద న్నారు. నాలుగునెలల క్రితం అధికారులను తీసుకువచ్చి స్పెషల్ డ్రైవ్ చేసినా పరిస్థితి లో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. కెవిపి కాలనీ, శశాంక్ గోయల్ కాలనీలో ఇళ్ల మధ్య మురుగునీరు పారుదల, తాగునీటి కలుషితం, వీధి లైట్లు వెలగకపోవడం తదితర సమస్యలను ఆమె చూపారు. తగిన సిబ్బంది లేక పారిశుధ్యం నిర్వహణ సరిగా లేదని అధికారులు చెబుతున్నారని కానీ లోపం ఎక్కడ ఉందో త్వరలో తెలుసుకుంటామన్నారు. తొలుత కేవిపి కాలనీ, శశాంక్ గోయల్ కాలనీలో పర్యటించారు. శశాంక్ గోయల్ కాలనీలో రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మించటం గుర్తించి స్థానిక అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆక్రమణలకు పాల్పడితే సహించమని, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయండని సూచించారు. కాలువలు తీయటం లేదని, ఖాళీ స్థలాలు అధికంగా ఉండటం వలన మురుగు నీరు చేరుతుందని ప్రజలు ఫిర్యాదు చేసారు. ఖాళీ స్థలాలలో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇళ్లల్లోకి పాములు వస్తున్నాయని, దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. శివారు ప్రాంతాలలో ప్రకాశవంతమైన వీధి దీపాలు ఏర్పాట చేయాలనీ ఎమ్మెల్యే ఆదేశించారు. పేరుకుపోయిన చెత్తకుప్పలపై కమిషనర్, మేయర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

డివిజన్ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు

పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్టు

రూ.2900 నగదు స్వాధీనం

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని నెహ్రూనగర్ ఫైర్ స్టేషన్ సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు తీసుకున్నట్లు పట్టణ ఎస్ఐ సంధ్యారాణి సోమవారం తెలిపారు. అందిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి రూ.2900 నగదు, పేక ముక్కలను సాధీన పరుచుకున్నామని, పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న సంఘటనలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం వెన్నాదేవి సమీపంలో సోమవారం జరిగింది. ఈ ప్రమాదంలో సత్తెనపల్లి పట్టణానికి చెందిన బెల్లంకొండ క్రిష్ణ వివేక్ తీవ్రంగా గాయపడ్డాడు. సత్తెనపల్లి నుండి వెన్నదేవి వైపు వెళుతుండగా బైక్ అదుపు తప్పి తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడిన యువకుడ్ని ఆటోలో సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు.

శ్రీరామ్ ఫైనాన్స్ రికవరీ మేనేజర్ ఆత్మహత్య

దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - నాదెండ్ల

శ్రీరామ్ ఫైనాన్స్ రికవరీ మేనేజర్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన గణపవరం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది సేకరించిన వివరాల ప్రకారం జక్కవారి వీధికి చెందిన జక్క శ్రీరామ్ కుమార్ ఆరు సంవత్సరాల నుంచి చిలకలూరిపేట శ్రీరామ్ ఫైనాన్స్‌లో రికవరీ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. శ్రీరామ్ ఫైనాన్స్‌కు సంబంధించిన రికవరీ నగదు చెల్లింపులు చేయకుండా శ్రీరామ్ కుమార్ సుమారు రూ.40లక్షల వరకు వాడి ఉండవ్చని భావిస్తున్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ వారు డబ్బులు చెల్లించాలని ఇంటి దగ్గరకు వచ్చి వివాదం చేశారు. ఆ అవమానాన్ని భరించలేక సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసి ఫ్యాన్‌కు తన భార్య చున్నీతో ఉరి వేసుకున్నారు. భార్య సింధు గణపవరం గ్రామ పంచాయతీలో బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్నారు. ఆమె మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఇంటి వచ్చి మూసి ఉన్న తలుపులు తీయగానే భర్త ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. సింధు భయపడి కేకలు వేయడంతో చుట్టూ పక్కలవారు వచ్చి చూసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి నాదెండ్ల ఎస్ఐ జి.పుల్లా రావు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S. No. 148/2023

బిట్వీన్ :

భూమిరెడ్డి యల్లారెడ్డి ....వాది

మరియు

కల్లం రత్నకుమారి .... ప్రతివాది

నోటీసు : కల్లం రత్నకుమారి, W/o. రాఘవరెడ్డి, నర్సాయపాలెం గ్రామం, బాపట్ల జిల్లా.

వాది దావా పరిహారములను కోరుతూ మీపై దావా దాఖలు చేసివున్నాడు. సదరు కేసు వాయిదా ది. 24-7-2025న మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపనలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : 24-7-2025

డి.చెన్నయ్య,

అడ్వకేటు, పిడుగురాళ్ళ.

సెల్ నెం : **94402 14833.**

ఖర్చులు భరించ లేక చివరి కోత వదిలిన పొగాకు రైతులు

వర్షాలు, కొనుగోళ్లు లేక టాప్లు 3,4 క్వింటాళ్లు నష్టపోవాల్సి వస్తోంది : పొగాకు రైతులు

చివరి కోత వదిలిన రైతులు

కొనుగోళ్లు లేక పొలంలోనే వదిలి వేసిన పొగాకు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఖర్చులు అధికమై కొనుగోలు చేసేవారు లేక పొగాకు పంట చివర్లు (టాప్లూ) షుమారుగా 3,4 క్వింటాలు వచ్చే దిగుబడిని వదిలి వేశామని కొంత మంది రైతులు అంటున్నారు. దీనికి తోడు రేట్లు లేవు. కొనే నాధుడు లేక కొంత మంది రైతులు పొలాల్లోనే వదిలి వేస్తే, మరికొంత మంది రైతులు మండేలపై వదిలి వేశామని మండల స్థాయిలో పొగాకు రైతులంటున్నారు. అకాల వర్షల వల్ల ఆకు పూర్తిగా నల్లగా మారి ఎందుకూ పని రాదని దానిని కనీసం గుల్ల, సూర ఆకు కింద కూడా ఎవ్వరు కొనరన్నారు. ప్రధా నంగా కొనుగోళ్లు లేకపో వటం, అసలు కొంటారో లేదో తెలియని పరిస్థితి నెల కొనడం.. కొన్ని కంపెనీలు బెస్టులు (మొదటి వలపులు) కొంటా మనటంతో పొగాకు రైతుల పరిస్థితి గందరగోళంలో ఉందని పొగాకు మండేలను పూర్తిగా వదలి వేశామంటు న్నారు. పందిర్ల మీద ఆర బెట్టిన ఆకు ఇటీవల 10 రోజుల నుంచి చిరు జల్లులకు తోడు ఉరుములు మెరుపులతో మండల నియోజకవర్గంలో కురుస్తున్న వర్షాలకు తడిచి పనికి రాకుండా పోయిందని మురికిపూడి, రామచంద్రాపురం గ్రామాల రైతులు కన్నీటి పర్యంత మౌతున్నారు. ప్రతి రైతు 3,4 క్వింటాలు ఈ విధంగా నష్ట పోవాల్సి వస్తుందంటున్నారు. పండిన పొగాకును ఎండ బెట్టేందుకు తాళ్లతో దం డాలు కట్టినందుకు, ఆటోలో కూలీలను తెచ్చినందుకు కూలి మూడు క్వింటాలు రూ.10వేలు అవుతున్నాయని ఆ మూడు క్వింటాలు ఖర్చులు భరించాలని లబోదిబోమంటున్నారు. దీంతో టాప్లు ఒక్క మురికిపూడి, రామచంద్ర పురంలో సుమారు గా 300 క్వింటాలు, మండల స్థాయిలో వెయ్యి క్వింటాళ్ల వరకు ఉండి రైతులు నష్టపోయామని రామచంద్రా పురం. 20ఎకరాలు సాగు చేసిన ధూళి పాళ్ల చౌదరయ్య అన్నారు. ఇప్పటికైనా కంపెనీలు ప్రభుత్వము వెంటనే స్పందించకపోతే మొదటి, రెండవ కోతలో వలి చిన ఆకులు కూడా రంగు మారే అవకాశం ఉందని అంటున్నారు. ఫిబ్రవరిలో వేసిన పంటలు చివరి కోతలు ఆలస్యమయ్యాయి అని మురికియోడి చెంషిన శ్రీరామ్ మూర్తి అన్నారు. టాపులు ఏప్రిల్ నెల ఆఖరున కోసి పొలం లోనే తాళ్లు కట్టి ఉంచామని ఇవి ఎండటానికి 20, 25 రోజులు పడుతుందని దానికి తోడు ఈ సంవత్సరం వర్షాలు ముందుగానే రావటంతో ఎకరంనర పంట ఆకు రంగు మారి పూర్తిగా నష్టపోయామని కన్నీటిపర్యంత య్యారు. దీనిని కనీసం గుల్లాకు కింద కూడా కొనరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కంపెనీలు స్పందించి ఉన్న ఆకునైన బెస్టులు రెండో రకమనే బేధము లేకుండా బెస్ట్‌రేటు తోటి రెండురకాలు కొను గోలు చేస్తే నష్టాన్ని తప్పించిన వారౌతారన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

14 లక్షల విలువైన, టాటా ఏసీ, 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రత్యేకమైన దర్యాప్తు తో అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అదుపులోకి

మంగళగిరి గ్రామీణ సిఐవై శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్

పోలీసుల అదుపులో నిందితులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

వాహనములు, మోటార్ సైకిల్లు దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను చాకచక్యంగా మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ అదుపులోకి తీసుకున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి, గ్రామీణ సీఐ ఉత్తర్వులు మేరకు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. సోమవారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో సిఐవై శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో సినీపక్కిలో ద్విచక్ర మోటారు వాహనాలు చోరీకి పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కన్నా గోపి, ఎస్కే సర్దార్, వీరి ఇరువురిని అదుపులోకి తీసుకొని సుమారుగా రూ. 14 లక్షల విలువైన టాటా ఏసీ 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇదిలా ఉండగా ఈనెల 17వ తేదీన పెదవడ్లపూడి గ్రామంలో సెంటర్లో పార్కు చేసి ఉన్న టాటా ఏసీ చోరీకి గురి అయిందని వాహనదారుడు మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేపట్టిన దర్యాప్తులో భాగంగా ముందస్తు సమాచారం మేరకు బాపట్లలోని ఒక వైన్ షాపు వద్ద నిఘా నేత్రాల ద్వారా ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకుని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మంగళగిరి మండల ప్రజలకు ఆయా ప్రాంతాలలో ఇళ్ల ముందు, వాహనాలను పార్క్ చేసినప్పుడు తరచుగా పరిశీలించుకొని అనుమానితుల పట్ల అపరమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై చిరుమామిళ్ల వెంకట్, ఎస్సై మహేష్‌ను పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రత్నరాజు, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ శేఖర్ బాబు, కానిస్టేబుల్ ఎన్ సాగర్ బాబును జిల్లా ఎస్పీ అభినందించారు.

మోటార్ సైకిళ్ళు దొంగతనం కేసులో నిందితులకు జైలు శిక్ష

ప్రజాశక్తి - తెనాలి

మోటార్ సైకిళ్ళు దొంగతనం కేసులో ఇరువురు నిందితులకు న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం కొల్లిపర మండలం కుంచవరం గ్రామానికి చెందిన వెలివెల కోటేశ్వరావు తన హీరో హెూండా ఫ్యాషన్ మోటార్ సైకిల్‌ను గత ఏడాది డిసెంబర్ 29న రాత్రి అతని ఇంటిముందు పార్క్ చేసి, ఉదయానికి వాహనం మాయ మైంది. అదే రోజు రాత్రి అదే గ్రామానికి చెందిన కేశన గంగాధర్ రావు తన మోపెడ్ ఇంటి ముందు పెట్టి ఉదయాన్నే చూడగా అది కనిపించలేదు. ఈ సంఘటనలపై బాధితులు ఇరువురు కొల్లిపర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కేసు నమోదు చేశారు. విచారణలో అమిరే ఆనంద్ కిషోర్ అలియాస్ చోటు, పిల్లి శ్రీనును అరెస్టు చేసి, మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకుని కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ముద్దాయిలపై నేరం రుజువు కావటంతో తెనాలి రెండవ అద నపు జూనియర్ సివిల్ జడ్జ్ పి. రాజశేఖర్ వారిరు వురికి ఆరు నెలల చొప్పున జైలు శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరపున సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరిశపోగు సునీల్ కుమార్ వాదించారు.

మొక్కు తీర్చుకునేందుకు వెళుతూ మృత్యు ఒడిలోకి

ఆటో బోల్తా పడి మహిళ మృతి

ప్రజాశక్తి - మాచర్ల / పెదకూరపాడు

జీవరత్నం (ఫైల్‌ఫొటో)

సాగర్ మాత వద్ద మొక్కు తీర్చుకునేందుకు వెళుతూ ఆటో బోల్తా పడి మహిళ మృతి చెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి పెదకూరపాడుకు చెందిన చెంబేటి జీవరత్నం(33) మరి కొంత మంది గుంటూరు-మాచర్ల ప్యాసింజర్ రైలుకు మాచర్ల చేరుకొని సాగర్ మాత గుడి దగ్గరికి వెళ్లేందుకు ఆటో ఎక్కారు. పట్టణ శివారులోని ఆర్టీసీ బస్ డిపో వద్ద ఆటోకు కుక్క ఎదురు గా రావడంతో కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా పడింది. ఆ ఘటనలో జీవరత్నం సంఘటనా స్థలంలోనే చనిపోగా మరో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. జీవరత్నం మృత దేహానికి సోమవారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామస్తులతో మమేకమై మాట్లాడుతున్న డిఎస్పి మురళీకృష్ణ

డోకిపర్రు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం

తుళ్లూరు డిఎస్పి మురళీకృష్ణ

ప్రజాశక్తి -మేడికొండూరు

మండల పరిధిలోని డోకిపర్రు గ్రామంలో ఆదివారం రాత్రి మేడికొండూరు పోలీసులు డిఎస్పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఎస్పి మురళీకృష్ణ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను క్రమ శిక్షణతో పెంచాలని, చరవాణికి దూరంగా ఉంచి పాఠ్యపుస్తకాలకు దగ్గర చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని వివరించేందుకే పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. మేడికొండూరు మండలంలో పలుగ్రామాలలో ఉన్న రౌడీ షీటర్లపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందన్నారు. తప్పు చేయా లన్న ఆలోచన వచ్చిన పోలీసులకు తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో మేడికొండూరు సిఐ నాగూర్ మీరా సాహెబ్, ఎస్సైలు ఖాజి బాబు, సుబ్బారావు పాల్గొన్నారు.

రాయితీపై పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి రూరల్

పశు పోషకులకు 50శాతం రాయితీతో దాణా అందించాల న్న ప్రభుత్వ సంకల్పం మేరకు రూరల్ గ్రామం అంగలకుదురు పశువైద్యశాలలో సోమవారం పశువుల దాణా పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేసిన కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ అనూష వివరాలను వెల్లడిం చారు. 50కిలోల బస్తా రూ.1110 ఉండగా రూ.555కే అందిం చినట్లు ఆమె చెప్పారు. ప్రతి పాడిరైతుకు 50కిలోల కేజీల దాణా సబ్సిడీపై అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, వీరవల్లి మురళి కాం పౌండర్ ఎన్ రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘం కౌన్సిల్ అత్యవసర సమావేశం కౌన్సిల్ హాల్లో మంగళవారం ఉదయం 11:30 గంటలకు చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు కమిషనర్ బి శేషన్న సోమవారం తెలిపారు. అజెండా అంశాలపై చర్చ జరగాల్సిన నేపథ్యంలో కౌన్సిల్‌సభ్యులు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

అధికారులకు వినతిపత్రం ఇస్తున్న భారతాపురం గ్రామస్తులు

ఇళ్లల్లోకి వాననీరు వస్తోందని ఆందోళన

ప్రజాశక్తి - వినుకొండ

వర్షాలకు డ్రెయినేజీ వ్యవస్థ లేని తమ ప్రాంతంలో ఇళ్లల్లోకి నీరు చేరుతోందని మండలంలోని భారతాపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రైతు సంఘం నాయకులతో కలిసి సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి గ్రీవెన్స్‌లో అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి ధాన్యం తడిసిపోతోందని, ఇతర వస్తువులన్నీ పాడవుతున్నాయని చెప్పారు. ఇంట్లో ఉండలేని దుస్థితిలో చిన్న పిల్లలు, వృద్ధులు నానా అగచాట్లు పడుతున్నారని వివరించారు. పారిశుధ్య పనులు సైతం సరిగా లేనికారణంగా రోగాలు వస్తున్నాయని చెప్పారు. సత్వరమే డ్రెయినేజీ కాల్వలు నిర్మించాలని అధికారులకు అర్జీనిచ్చారు. త్వరలోనే గ్రామాన్ని సందర్శిస్తామని, నిధుల కొరత దృష్ట్యా అధిక సమస్య ఉన్నచోట పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు సిహెచ్.సురేష్‌రాజా, ఆర్.మునివెంకటేశ్వర్లు, ఎం.నాగేశ్వరరావు, ఆర్.శ్రీను పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శివకుమారి

ఆశాలకిచ్చిన హామీలపై జీవోలివ్వాలి

ప్రజాశక్తి - రెంటచింతల

గత ప్రభుత్వంలో అంగీకరించిన అంశాలపై వెంటనే జీవో విడుదల చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి డిమాండ్ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల సమావేశం పుష్పలత అధ్యక్షతన సోమవారం నిర్వహించగా శివకుమారి మాట్లాడుతూ 20 ఏళ్లుగా పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాలకు కనీస వేతనాలు, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్, వయోపరిమితి పెంపు, మట్టి ఖర్చులు, తదితర డిమాండ్లను అంగీకరించి అమలు చేయడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చిందని, ఇవి అమలైతే వారానికి 72 నుంచి 90 గంటలకు పని చేయాల్సి వస్తుందని, కార్మికులకు హక్కులే ఉండవని చెప్పారు. వీటి రద్దుతోపాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు అందరు భాగస్వామ్యం కావాలని కోరారు.

2న మాచర్ల మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ ఎన్నిక

ప్రజాశక్తి - మాచర్ల

మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ పదవులకు వచ్చే సోమవారం ఎన్నిక జరగనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురజాల ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో 2వ తేదీన ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఎన్నిక ఉంటుందని తెలిపారు.

నమ్మించి పొలాలు తీసుకుని మోసం

జీవనాధారం కోల్పోయి ఐదేళ్లుగా అవస్థ పడుతున్నామని రైతుల ఆవేదన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పచ్చడి మెతుకులు కాదు పరమాన్నం పెడతాం.. మీ పొలాలు ఇవ్వండి అని మాయమాటలు చెప్పి సాగు భూములు తీసుకున్న అధికారులు నేడు పత్తా లేకుండా పోయారు. తమకు కేటాయించిన భూమి చూపాలని ఐదేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. వ్యవసాయమే జీవనాధారమైన తమకు భూమి లేకపోవడంతో బతుకు భారమైందని మండలంలోని పాతగణేశునిపాడు గ్రామస్తులు వాపోయారు. తమ సమస్యపై అధికారులకు మరోసారి విన్నవించేందుకు పిడుగురాళ్ల వచ్చిన వారు ప్రజాశక్తి ఎదుట వెళ్లబోసుకున్నారు.. వారి వివరాల ప్రకారం...

పిడుగురాళ్ల మండలంలోని పాతగణేశునిపాడు గ్రామానికి చెందిన 22 మంది రైతులు సుమారుగా 40 ఏళ్లుగా గ్రామ శివారు ప్రాంతంలో బంజరు భూమిలో సాగు చేసుకుంటున్నారు. 2007లో ప్రభుత్వం అధికారకంగా పట్టాలిచ్చి ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేయడంతోపాటు పాస్‌పుస్తకాలు కూడా ఇచ్చింది. ప్రభుత్వం నుండి వ్యవసాయదారులకు వచ్చే అన్ని పథకాలు అందేవి. 2020లో ఈ భూముల్లో అధికారులు సరిహద్దు రాళ్లు వేశారు. ఇదేమిటని అడిగితే ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఇది అటవి భూమి అని, ఇక్కడ ప్రభుత్వం జగనన్న కాలనీ ఏర్పాటు చేయబోతుందని, మీకు ఇచ్చిన పట్టాలలో ఉన్న సర్వే నంబరు ఇక్కడ కాదని, వేరే ప్రాంతంలో ఉన్నదని చెప్పారు. రైతులు ఎన్ని చెప్పినా వినలేదు. ప్రభుత్వం ఇక్కడ త్వరలో ఇళ్ళు నిర్మించబోతోందని, అందుకోసం 60 ఎకరాలు కేటాయించిందని తెలిపారు. రైతుల వద్ద ఉన్న పట్టాల్లోని సర్వే నంబర్ల ఆధారంగా భూముల్నిస్తామని నమ్మించి అప్పటి వరకూ వారు సాగు చేసుకుంటున్న భూములు తీసుకున్నారు. మీకు భూముల్నిప్పించే బాధ్యత మాది.. అని మాటిచ్చారు. అయినా భూములు మాత్రం చూపలేదు. పైగా జగనన్న ఇళ్ల నిర్మాణం నిలిచిపోయింది. రైతులకిచ్చిన పట్టాల్లో ఉన్న సర్వే నంబర్ 476-6లో ఉన్న భూములను ప్రస్తుతం కోనంకి గ్రామానికి చెందిన కొందరు సాగు చేసుకుంటున్నారు. ప్రభుత్వం వారికి కూడ పట్టాలు ఇచ్చిందని అక్కడివారు చెబుతున్నారు. ఈ సమస్యపై ఐదేళ్లుగా అధికారులు పట్టించుకోవడం లేదని బాధిత రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

ఆ పొలంలోనే నా భర్త చనిపోయాడు : పోలుబోయిన రాములమ్మ

వ్యవసాయం చేస్తూ నా భర్తకు కరెంట్ షాక్ తగలడంతో చనిపోయాడు. ఆ పొలంలోనే సమాధి కూడ కట్టించాం. అప్పు తెచ్చి సాగుచేశా. పంట చేతికొచ్చే సమయానికి అధికారులు భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఐదేళ్లుగా ఆ అప్పు తీర్చలేక అవస్థ పడుతున్నా. మాకు కేటాయించిన భూమి ఇప్పించాలని అధికారులను వేడుకున్నా కనకరించడంలేదు.

రాళ్ల గుట్టల భూమిని చదును చేసి సాగు : షేక్ నూర్

రాళ్ల గుట్టలగా ఉన్న భూమిని ఎంతో ఖర్చు పెట్టి చదును చేసుకున్నాం. మట్టి తోలించి వ్యవసాయం చేసుకున్నాం. పంటలు చేతికందే సమయంలో అధికారులు భూములు స్వాధీనం చేసుకున్నారు. ఎన్ని అర్జీలు పెట్టినసా పట్టించుకోవడం లేదు. మాకు ప్రభుత్వం ఇచ్చిన ఆ ఎకరం పొలమే జీవనాధారం. సాగు లేకపోవడంతో కూలి పనులకు వెళ్తున్నాం.

పట్టించుకోవడం లేదు : షేక్ మస్తాన్‌వలి

న్యాయం కోసం ఐదేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం. అధికారులు మా మాటలు వింటారు కాని చర్యలేమీ తీసుకోరు. తిరిగి తిరిగి విసిగిపోతున్నాం. ఉన్న భూమి కోల్పోవడంతో కుటుంబాల్లోనూ గొడవలు వస్తున్నాయి.

జంట హత్యలు టిడిపి వారిపనే : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి వారి మధ్య ఆధిపత్య పోరులో భాగంగా జరిగిన జంట హత్యలకు వైసిపి నాయకులపై కేసులు పెట్టడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నరసరావుపేటలోని వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలోని గుండ్లపాడులో టిడిపి కార్యకర్తలు దేవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు ద్విచక్ర వాహనంపై వెళు తుండగా వెనక నుండి వాహనంతో ఢీ కొట్టి, రాళ్లతో, కత్తులతో హతమార్చింది టిడిపి వారేనని అన్నారు. గ్రామంలో టిడిపి వర్గాల మధ్య జరిగిన దాడి అని, తోట చంద్రయ్య హత్యతో ఈ హత్యలకు సంబంధం లేదని స్వయంగా జిల్లా ఎస్‌పి కూడా చెప్పారని అన్నారు. ఈ కేసులో ఎ1 నుండి ఎ5 వరకు నిందితులను కూడా అరెస్టు చేసినట్టు చెప్పారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, వైసిపి పల్నాడు జిల్లా అధ్యక్షునిగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏడాదిగా ఊళ్లో లేని పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని ఈ కేసులో ఎ6, ఎ7గా చేర్చడం అన్యాయమని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని అన్నారు.

హత్యా రాజకీయాలు కాదు.. అభివృద్ధి కావాలి

ప్రజాశక్తి - మాచర్ల

వెనుకబడిన పలనాడు ప్రాంతంలో ఇకనైనా హత్య రాజకీయాలకు స్వస్తి పలికి అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు అందరు కృషి చేయాలని మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు కోరారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. గుండ్లపాడులో జరిగిన జంట హత్యలతో ఆ కుటుంబాల పరిస్థితి ఏమిటనే విషయం ఒక్క క్షణం ఆలోచిస్తే జరిగిన నష్టం అర్ధమవుతుందన్నారు. ఆధిపత్యం కోసం, నాయకుల మెప్పుకోసం ఒకరినొకరు హత్యలు చేసుకుంటూ పోతే మిగిలేదేమిటన్నారు. కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం గుర్తించాలని కోరారు. హత్య రాజకీయాలు మానుకొని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేస్తున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఫ్యాక్షనిజంలో తన తండ్రిని కోల్పోయి ఎన్ని ఇబ్బందులు పడ్డానో తనకు తెలుసన్నారు. ఎన్నో కుటుంబాలు తమ ఆప్తులను కోల్పోయి అవస్థ పడుతున్నాయన్నారు. పదవులు, రాజకీయాలు శాశ్వతం కాదని, స్నేహాలు, బంధుత్వాలే శాశ్వతమని చెప్పారు.

యానాది కాలనీలో అధికారుల పరిశీలన

- స్థానికులతో మాట్లాడి వీడియోల ద్వారా వివరాల సేకరణ
- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని జాగుపాలెంలో కరకట్ట పక్కనున్న యానాది కాలనీని అధికారులు సోమవారం సందర్శించి స్థానికులతో మాట్లాడారు. 'దుర్భరం యానాదులు జీవనం' అనే శీర్షికతో ప్రజాశక్తిలో ఆదివారం ప్రత్యేక కథనం ప్రచురితమైన నేపథ్యంలో అధికారులు స్పందించారు. పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమాధికారి కె.జ్యోత్స్న ఆదేశాల మేరకు యానాది కాలనీని స్థానిక పురుషోత్తమపట్నం గిరిజన సంక్షేమ పాఠశాల హెచ్‌ఎం పి.కుమారి, జూనియర్ అసిస్టెంట్ బి.రామకోటేశ్వరరావు సందర్శించారు. వారితోపాటు సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు ఉన్నారు. స్థానికులతో మాట్లాడి వారు చెప్పే వివరాలను వీడియో ద్వారా సేకరించడంతోపాటు సమస్యలు తెలుసుకుని ఆ పరిసరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ 30 ఇళ్లల్లో 60-70 కుటుంబాలకు చెందిన 100 మందిమి ఉంటున్నామని చెప్పారు. ఊర్లోని మురుగు నీరు, వర్షపు నీరు తమ నివాసాల వద్దకు ఎలా వస్తుందో చూపారు. గత ప్రభుత్వం హయాంలో 60 కుటుంబాలకుగాను 14 కుటుంబాలకు గుదేవారిపాలెం వద్ద జగనన్న కాలనీలో ప్లాట్లు ఇచ్చినా వెళ్లలేకపోయామని, ఆ ప్రాంతానికి కనీసం ఆటో సదుపాయమూ లేదని, ఏరోజుకారోజు కూలి పనులు చేసుకునే తాము అంతదూరం వెళ్లలేకపోయామని, పైగా ఇళ్ల నిర్మించుకునే ఆర్థిక స్తోమతా లేదని వివరించారు. ప్రస్తుతం తాము ఉంటున్న కాలనీ నుండి పిల్లల్ని అంగాన్వాడీ కేంద్రానికి తీసుకెళ్లాలంటే చిలకలూరిపేట-చీరాల ప్రధాన రహదారిపై కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తోందని, అందుకే వారిని పంపించడం లేదని చెప్పారు. కొందర్ని కొమరవల్లిపాడులోనే మున్సిపల్ స్కూల్‌కి పంపిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు అందరికీ అందడం లేదన్నారు. తమకు విద్యుత్ సౌకర్యం లేదన్నారు. ఈ అంశాలన్నింటినీ అర్జీ రూపంలో అందించారు. పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని, ఇళ్ల నిర్మించాలని అధికారులను కోరారు. ఎస్సీ, ఎస్టీలకు అందించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సదుపాయాన్ని సత్వరం కల్పించాలన్నారు. వీరికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

నల్లబర్లీ పొగాకు తక్షణమే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

నల్లబర్లీ పొగాకును తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో నాయకులు జంపని రామారావు అధ్యక్షతన విస్తృత సమావేశం జరిగింది. సమావేశంలో రామారావు మాట్లాడుతూ మండలంలో పేద వర్గాల వారు నల్లబర్లీ పొగాకును ఎక్కువ మంది పండించారని తెలిపారు. మూడేళ్లుగా అధిక దిగుబడి, మంచి ధర పలికినందున ఎక్కువ మంది రైతులు గత అప్పుల బారి నుండి బయట పడేందుకు పొగాకు వైపు మళ్ళారని అన్నారు. గత సంవత్సరం రూ.18వేల వరకు కొన్న పొగాకు ప్రస్తుతం రూ.4000 లకు కూడా కొనే వారు లేక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ముఖ్యమంత్రితో సహా పలువురు మంత్రులు పొగాకును వెంటనే కొనుగోలు చేస్తామని ప్రకటన చేస్తున్నారు కానీ కొనుగోళ్ళు జరగటం లేదని తెలిపారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల నుండి పొగాకు కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు పాదయాత్రలలో గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు హామీలు

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు

ఇచ్చారని, అది ఆచరణలో అమలు కాలేదని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే, ఎం.పి. పెదనందిపాడు, ప్రత్తిపాడు వచ్చిన ప్రతి సారి గుంటూరు ఛానల్ పనులు ప్రారంభి స్తామని చెబుతున్నారే తప్ప ఎక్కడా పనులు ప్రారంభం కాలేదన్నారు. నిధులు కేటాయించిన దాఖలాలు లేవని అన్నారు. గుంటూరు చానల్ పొడిగింపుకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తే నాలుగు మండలాలలోని సుమారు 50 గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ఇటీవల నాగులపాడు వచ్చిన సందర్భంగా స్థానిక ఎం.పి. ఈ ప్రాంత ప్రజలు తాగునీటి కష్టాల గురించి విన్నవించు కున్నారని తెలిపారు. నల్లమడ ఆధునీకరణ కొరకు, గుంటూరు చానల్ పొడిగింపు కొరకు అన్ని ప్రజా సంఘాలు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నా పరిష్కారానికి నోచుకో లేదని అన్నారు. ఎన్నో ఏండ్లుగా రైతులు ఎదురు చూస్తున్న గుంటూరు చానల్ పొడిగింపు పనులు వెంటనే ప్రారంభిం చాలని కోరారు. ఎనిమిది మండలాల్లోని లక్షలాది ఎకరాలు ముంపుకు గురౌతున్నా యని అన్నారు. పిచ్చి చెట్లు, అడవి తుమ్మ చెట్లు అడవిలాగా పెరిగి నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటు న్నాయని అన్నారు. వెంటనే నల్లమడ ఆధునీకరణ కొరకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, రైతుల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. అన్నదాత సుఖీభవ అమలు జరిపి కౌలు రైతులకు కూడా వర్తింప జేయాలని కోరారు. మహిళలకు నెలకు రూ.1500 బ్యాంకు ఖాతాలో వేస్తామన్నారని, మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని, వాటిని అమలు జరపడం లేదని వెంటనే వాటి అమలుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి హామీ కార్మికులకు రోజుకు రూ.300 వేతనం అమలు చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రతి కుటుంబానికి 300 పని దినాలు కల్పించాలని కోరారు. ఉచిత ఇసుక హామీని అమలు జరిపి భవన నిర్మాణ కార్మికులకు పని దొరికేలా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఇసుక కొరత కారణంగా పనులు లేక పస్తులుంటున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత 5 నెలలుగా బకాయి ఉన్న మెనూ బిల్లులు, జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. 42 రోజుల సమ్మె విరమణ సందర్భంగా అంగన్ వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు, మర్రి లక్ష్మి, నల్లమోతు రాజేంద్ర, ఫణిదపు భువ నేశ్వరి, అన్నలదాసు ఆశీర్వాదం పాల్గొన్నారు.

కుంచనపల్లిలో సిసి రోడ్లపై నిలిచిన వ్యర్థపు వర్షపు నీరును సెప్టిక్ ట్యాంక్ ద్వారా తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

వర్షపు నీరు తొలగింపు

'ప్రజాశక్తి' వార్తకు స్పందించిన అధికారులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వర్షపు నీరు రోడ్లపై నిలబడి, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఏం టీ ఎం సీ పరిధిలోని కుంచనపల్లి గ్రామ పరిధిలోని ప్రధాన రహదారిపె అధికంగా వర్షపు నీరు చేరి, గ్రామస్తులకు, ప్రయాణికులకు అసౌకర్యంగా ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆదివారం 'ప్రజాశక్తి'లో ప్రచురణమైన వార్తకు, మున్సిపల్ అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టేందుకు స్పందించారు. సోమవారం సెప్టిక్ ట్యాంక్ సహాయంతో రోడ్లపై నిలిచిన వ్యర్ధపు మురుగు నీరును ఎట్టకేలకు తొలగించారు. దీంతో పలువురు స్థానికులు వర్షపు నీరు తొలగింపుపై అధికారుల స్పందనకు అభినందనలు తెలిపారు.

సిసిఆర్‌సిలపై దృష్టిపెట్టండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఖరీఫ్ లో వాస్తవం గా పంటల సాగు చేస్తున్న కౌలు రైతులు అందరికీ సిసిఆర్సీ కార్డులు అందిం చేందు కు క్షేత్రస్థాయిలో వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికా రులు సుమ న్వయంతో పనిచేసేలా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిం చాలని వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ కోరారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మితో కలిసి రాజశేఖర్ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహి ంచారు. కౌలు రైతు గుర్తింపు కార్డులు మంజూరు, అన్నదాత సుఖీభవ పథకంపై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో సమీక్షించారు. రాజశేఖర్ మాట్లాడుతూ అర్హత ఉన్నవారికే సిసిఆర్సీ కార్డులు అందించేలా మండల జిల్లా స్థాయి వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అర్హులైన రైతులు వివరాలను వెబ్ ల్యాండ్‌లో గ్రామ, మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో వెరిఫై చేసిన జాబితాలను రెండు రోజుల్లో అందించాలన్నారు. వెబ్ ల్యాండ్ రైతుల ఆధార్ నెంబర్లు తప్పులు ఉంటే రెవిన్యూ అధికారుల ద్వారా సరి చేయించి వివరాలను అందించాలన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ భార్గవ తేజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్నా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తుళ్లూరులో బాలోత్సవం

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరులో సోమవారం బాలోత్సవం (సమ్మర్ క్యాంపు)ను ప్రజా సంఘాల కార్యాలయంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు పోపూరి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. బాల, బాలికలు పాల్గొన్నారు. బాలలు పాఠ్యాంశాలు నేర్చుకోవడంతో పాటు, సాంస్కఅతిక కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొనాలని, చిన్నతనం నుండే సామాజిక అంశాలపై అవగాహన అలవర్చుకోవాలని వెంకటేశ్వర్లు అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని చెప్పారు. ఈ క్యాంపులో బాల బాలికలకు ఆసక్తి కలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో క్యాంపు నిర్వహకులు కె.సునీత పాల్గొన్నారు.

యుటిఎఫ్ కార్యాలయంలో హెల్ప్‌లైన్ డెస్క్

ప్రజాశక్తి - గుంటూరు

ఎస్‌జిటి టీచర్ల బదిలీలకు దరఖాస్తు చేసుకునే అవకాశం నేటితో ముగుస్తున్నందున దరఖాస్తు చేసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్ రావు, ఎం.కళాధర్ అన్నారు. బ్రాడీపేట యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ సెంటర్‌లో టీచర్లు బదిలీలకు పెద్ద సంఖ్యలో వచ్చి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ కచ్చితంగా బదిలీ కావలసిన టీచర్లు, సాధారణ బదిలీ కోరుకునే వారు నేటిలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. టీచర్లకు ఉచితంగా సర్వీస్ చేయడానికి యుటిఎఫ్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తులు ఆన్‌లైన్ చేసే కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురుణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు జి.వెంకటేశ్వరరావు, బెల్లంకొండ ప్రసాదు, ఎం.కోటిరెడ్డి, వి.వినోదు, షేక్.గఫారు పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్ సెంటర్‌ను వినియోగించుకుంటున్న ఉపాధ్యాయులు

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

పంట కాలువల మరమ్మతులు చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి దుగ్గిరాల : పంట కాలువల మరమ్మతులు వెంటనే చేపట్టాలని సోమవారం స్థానిక తహశీల్దార్ ఐ సునీతకు సిపిఎం నాయకులు జెట్టి బాలరాజు, బి అమ్మిరెడ్డి, హరిష్ వెంకట్రావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్ నుండి వెళ్లే తూములు పాడైపోయి, షట్టర్లు విరిగిపోయాయిని తెలిపారు. ఖరీఫ్ ప్రారంభమైతే పంట కాల్వల ద్వారా పొలాలకు సక్రమంగా నీరు అంతే పరిస్థితి లేదన్నారు. మండల పరిధిలో ప్రారంభించిన చిన్న చితక పనులు నత్త నడకన సాగుతున్నాయని తెలిపారు. ఆర్‌బిసి డ్రెయిన్‌లో తూటి కాడ, గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోయి ఉన్నదని వర్షాలు కురిస్తే చేలో నీరు బయటకు వెళ్లే మార్గం లేదని వెంటనే పూడిక పనులు చేపట్టాలని అర్జీలో పేర్కొన్నారు.

మెగా క్లీన్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి

ప్రజాశక్తి - గుంటూరు

క్లీన్ అండ్ గ్రీన్ గుంటూరు కోసం నగరంలో వార్డుల వారీగా చేపట్టిన మెగా క్లీనింగ్ కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను, ప్రజల ఫిర్యాదులను 48 గంటల్లోగా పరిష్కరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం 21వ వార్డులోని భానుప్రసాద్ కాలనీ, శశాంక్ గోయల్ కాలనీ, కెవిపి కాలనీ మెయిన్ రోడ్ ప్రాంతాల్లో కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవితో కలిసి పర్యటించి మెగా క్లీన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మెగాక్లీన్ కార్యక్రమం ద్వారా వార్డులలో సుదీర్ఘ కాలం నుండి ఉన్న పారిశుధ్యం, డ్రెయినేజి సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కెవిపి కాలనీ మెయిన్ రోడ్‌లో ఆక్రమణలను రెండ్రోజుల్లో తొలగించా లన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. కమిషనర్

ప్రజలతో మాట్లాడుతున్న మేయర్, కమిషనర్, ఎమ్మెల్యే

మాట్లాడుతూ అనధికార హోర్డింగ్‌లు, బోర్డులు ఉంటే తొలగించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగా క్లీన్ ద్వారా నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన పారిశుధ్యాన్ని అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, డిప్యూటీ సిటి ప్లానర్ సూరజ్ కుమార్, డిఈఈ మధుసూదన్, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, బయాలజిస్ట్ రామారావు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నేడు మతసామరస్య ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి

పహల్గామలో ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా, మతసామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణకై మంగళవారం సాయంత్రం సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ, పాస్టర్స్ అసోసియేషన్, ముస్లిం ధార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో సమైక్యత సభ, ర్యాలీ నిర్వహిస్తున్నట్లుగా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. సభలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ఉగ్రవాద వ్యతిరేక, మత సామరస్యం కోరే సంస్థల ప్రతినిధులు, లౌకిక వాదులు పాల్గొని ప్రసంగిస్తారని ఆ సంఘాలు తెలిపాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరాయి.

మాట్లాడుతున్న ఎం.వి.రఘునాధరావు

మాదాల రంగారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - తెనాలి

ఏపీ ప్రజానాట్యమండలి, పట్టణానికి చెందిన అభ్యుదయ కళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ ఇస్కస్ కార్యాలయంలో విప్లవ సినీ నటుడు మాదాల రంగారావు జయంతి సభను సోమవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. బొల్లిముంత కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ఎంవి రఘునాధరావు మాట్లా డుతూ మాదాల రంగారావు విప్లవ భావాలు కలిగిన నటుడని, ఆయన నటించిన సినిమాలన్నీ ప్రజా చైతన్యానికి నాంది పలికాయన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, దేవి, నాగమణి, నీలాంబరం, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అర్జీలకు తక్షణ పరిష్కార మార్గం చూపండి

పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీను తక్షణమే విచారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కార్యక్రమంలో వచ్చే అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ పోకుండా చూడాలన్నారు. అంతేకాకుండా ఐగాట్ కర్మయోగి యాప్ జిల్లాలో ఉన్న అన్ని కార్యాలయాలలో సిబ్బంది పూర్తి చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యులు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న బక్రీదు పండుగ దృష్టిలో ఉంచుకొని గోవధ జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాల వద్ద పారిశుధ్య పనులు చేపట్టి పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ నుండి తాగునీటిని విడుదల చేసిన సందర్భంగా సంబంధిత పోలీస్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపే విధంగా చూడాలన్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులు దృష్ట్యా జిల్లాలో అంటు వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వైద్య, నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు.

1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అర్జీల నమోదు : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు ఫిర్యాదులను నేరుగా చేసుకునే అవకాశం ఉంది. నరసరావుపేట కలెక్టరేట్ వద్దకు రాకుండా ఆయా మండలాల్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా ఫిర్యాదులు సమర్పించవచ్చని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఒకవేళ పరిష్కార వేదికకు హాజరు కాలేని ఫిర్యాదిదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1100కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేసిన తర్వాత సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు. నమోదైన అర్జీల ప్రస్తుత పరిస్థితి గురించి సమాచారం తెలుసుకునేందుకు 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు నేరుగా కాల్ చేయవచ్చని చెప్పారు. ప్రజలు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి meekosam.ap.gov.in వెబ్ సైట్‌లో అర్జీలను నేరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న పిడిఎం నాయకులు

మావోయిస్టుల మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పజెప్పాలి

పిడిఎం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ ఎన్‌కౌంటర్లో మృతి చెందిన 27 మంది మావోయిస్టుల మృత దేహాలను బంధువులకు అప్పజెప్పాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎం నాయకులు జి.రామకృష్ణ మాట్లాడుతూ మత దేహాలను బంధువులకు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని కాల్పుల విరమణ ప్రకటించిన మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు, జంగు పత్రిక ఏడిటర్ సజ్జ నాగేశ్వరరావును కేంద్ర, రాష్ట్ర బలగాలు కాల్చి చంపటం దుర్మార్గమన్నారు. మంత్రి అచ్చం నాయుడు శ్రీకాకుళం జిల్లా ఎస్‌పి ద్వారా కేశవరావు కుటుంబ సభ్యులను బెదిరించడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో పిడిఎం సీనియర్ నాయకులు నల్లపాటి రామారావు, జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ, సిఐటియు నాయకులు సిలార్, పికెఎస్ జిల్లా నాయకులు కంబాల ఏడుకొండలు, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు శిఖనం చిన్న పాల్గొన్నారు.

వికలాంగునితో మాట్లాడుతున్న కలెక్టర్

వికలాంగుని వద్దకు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి సోమవారం నరసరావుపేటకలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తనకు పెన్షన్ పంపిణీలో నెలకొన్న సమస్య పరిష్కరించాలని కోరుతూ మూడు చక్రాల కుర్చీలో వచ్చిన బొల్లాపల్లి మండలానికి చెందిన దివ్యాంగుడు ఎం సుధాకర్ కలెక్టరేట్ వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.అరుణ్ బాబు స్వయంగా సుధాకర్ వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తన సమస్య తక్షణమే పరిష్కరించే విధంగా తన ఉదారతను చాటుకున్నారు. సుధాకర్ పెన్షన్ సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మానవతా దక్పథంతో సుధాకర్ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. కార్య క్రమంలో డిఆర్డిఏ పిడి ఝాన్సీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. రవి పాల్గొన్నారు.

ఏఎస్ఐ సైదా నాయక్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణ పోలీస్ స్టేషన్లో నూతన ఏఎస్ఐగా బి. సైదా నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నరసరావుపేట టూ టౌన్ నుంచి ఆయన బదిలీపై మాచర్ల వచ్చారు. ఏఎస్ఐ సైదా నాయక్ స్వగ్రామం రెంటచింతల. గతంలో ఆయన ఇక్కడ కాని స్టేబుల్‌గా చాలాకాలం విధులు నిర్వహించారు.

శ్రీరామమూరి

నల్లబర్లీ పొగాకును రూ.15వేలకు కొనుగోలు చేయండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఐటీసీ,జీపీఐ, అలయన్స్, ఎంఎల్, పోలిశెట్టి, తదితర పొగాకు కంపెనీలు నల్లబర్లీ పొగాకు క్వింటాలు రూ.15 వేలకు వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో సోమవారం రైతు సంఘ నాయకులు అన్నారు. వీలుకాకపోతే ప్రభుత్వ సంస్థ మార్క్ ఫెడ్ ద్వారా కొని రైతులను ఆదుకోవాలని అన్నారు. స్థానిక ఎన్నార్టీ సెంటర్లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్ వద్ద ఉన్న ఐటీసీ కంపెనీ ఎదురుగా పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మంత్రి సమక్షంలో కంపెనీలు అంగీకరించిన విధంగా బర్లీ పొగాకును వెంటనే కొనుగోలు చేయాల న్నారు. ప్రభుత్వం వెంటనే నల్లబర్లీ పొగాకు బోర్డు పరిధిలోకి చేర్చా లన్నారు. బర్లీ పొగాకు రైతులు సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున జరిగే నిరసన దీక్షకు ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బర్లీ పొగాకు రైతులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు డాక్టర్ కొల్లా రాజ మోహనరావు, తాళ్లూరి బాబురావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహానాడు టిడిపికి పెద్ద పండుగ : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపికి మహానాడు పెద్ద పండుగ అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జయంతి రోజున మహానాడును నిర్వహించడం టిడిపి సంప్రదాయంగా వస్తుందన్నారు. ఈ నెల 27,28,29 తేదీలలో కడపలో నిర్వహించనున్న మహానాడు జయప్రదం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహానాడును ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. యువనాయకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో చేపడుతున్న మహానాడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆయన నేరుగా టీడీపీ కార్యకర్తలతో మాట్లాడి, టీడీపి శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. తాను హెల్త్ క్యాంప్ కమిటీకి ఇంచార్జ్ గా ఉన్నానని, మహానాడుకు వచ్చే వారికీ ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య సేవలు అందించేందుకు తాను సిద్ధంగా ఉంటానని చెప్పారు. సమావేశంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, నియోజకవర్గ నాయకులు గట్టుపల్లి సత్యనారాయణ, గూడూరి శేఖర్, బండారుపల్లి విశ్వేశ్వరరావు, షేక్. మహబూబ్ సుభాని, పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, తాళ్లూరి సత్యనారాయణ, చల్లాసుబ్బారావు పాల్గొన్నారు.

మాచర్లలో జూన్ 1న తెలుగు సినిమా పాటల పోటీలు

ప్రజాశక్తి - మాచర్ల

గాన గంధర్వుడు డాక్టర్ ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జూన్ 1వ తేదీ సాయంత్రం 7 గంటలకు డాక్టర్ ఎస్.పి బాలసుబ్రమణ్యం కళాపరిషత్ మాచర్ల వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి తెలిపారు. సోమవారం పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ భవనంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీన ఉదయం 9 గంటలకు ఎంపిక జరుగుతుందని, ఈ ఎంపికలో 25 మంది గాయనీ గాయకులను ముగ్గురు న్యాయ నిర్ణేతలు ఎంపిక చేస్తారని, ఎంపికైన గాయనీ గాయకులతో అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.7వేలు, మూడవ బహుమతి రూ.5వేలు, నాలుగవ బహుమతి రూ.4వేలు, 5వ బహుమతి రూ.3 వేలు, ఎంపికైన మరో 20 మంది గాయనీ గాయకులకు ఒక్కొక్కరికి రూ.1000ల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారన్నారు. కార్యక్రమానికి కళాభిమానులు, కళాపోషకులు సంగీతప్రియులు ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కళా పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్‌ఖాన్, ఉపాధ్యక్షులు బాహేటం శేషగిరి రాజు, సహాయ కార్యదర్శి పులుసు శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్న కేశవరావు పాల్గొన్నారు. పూర్తి వివరాలకు 9505453457, 9573786029, 9866537346 నంబర్లను సంప్రదించాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కొత్తమాసు శ్రీరామమూర్తి

లస్సీ ప్యాకెట్లు అందజేస్తున్న టిడిపి నేతలు

లస్సి ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి - రెంటచింతల

టిడిపి సీనియర్ నేత పేరయ్య చౌదరి 13వ వర్ధంతి వేడుకలను సోమవారం మండల కేంద్రమైన రెంటచింతలలోనే బస్టాండ్ సెంటర్లో పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తహశీల్దార్ మేరీ కనకం ముఖ్య అతిథిగా హాజరై లస్సి ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శివ నాగేశ్వరరావు టిడిపి అధ్యక్షులు రాజారెడ్డి కావూరు నాగయ్య లేల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో జీవితాలు నాశనం

ప్రజాశక్తి- రెంటచింతల

బాల్య వివాహాలతో ఆరోగ్యం దెబ్బ తినడంతోపాటు పాటు వారి జీవితాలు నాశనం అవుతాయని పల్నాడు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ కౌన్సిలర్ కే.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వాయి గ్రామంలో కిషోరి వికాసం ప్రత్యేక వేసవి శిక్షణ కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు బాలురతో సమానంగా బాలికలు అవకాశాలు అందిపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెంటచింతల సెక్టరు-2 సూపర్వైజర్ నాగమణి అంగనవాడి సిబ్బంది కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

విద్యుత్ లైను పనులు అడ్డుకుంటున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యుత్ లైను పనులు అడ్డుకుంటున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం గండిగనుమల గ్రామంలో 50సుగాలీల కుటుంబాలు విద్యుత్ లో-ఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి పథకంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్‌లైను పనులను రామావత్ రాము నాయక్, విద్యుత్ లైన్‌మెన్ రామావత్ బాలాజీనాయక్ అడ్డుకుంటున్నారని తెలిపారు. విద్యుత్ పనులు త్వరిత గతిన ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐ టియు నాయకులు ఎస్.ఆంజనేయులు నాయక్, షేక్ సిలార్ మసూద్, పిడిఎం నాయకులు నల్లపాటి రామా రావు, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, పికెఎస్ నాయకులు కె.ఏడుకొండలు, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు శిఖినం చిన్నా, సుగాలి పెద్దలు బాలాజీనాయక్, హనుమానాయక్, రామావత్ ఏడుకొండలు, చంద్రనాయక్, రామా వత్‌కృష్ణ నాయక్, స్వామినాయక్, రామావత్ తావుర్య నాయక్ పాల్గొన్నారు.

ఇసుక నిల్వలు పెంచండి

ఇన్‌ఛార్జికలెక్టర్ భార్గవ తేజ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో వర్షాకాలంలో ఇసుక సరఫరాకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అవసరమైన ఇసుకను స్టాక్ పాయింట్లలో నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని డిఆర్‌సి సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ సమావేశ ఎజెండా అంశాలకు సంబంధించి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం

నుంచి వైకుంఠపురం వరకు నావిగేషన్ ఛానల్ 4 లో ఇసుక త్రవ్వకాలకు సంబంధించి సర్వే పూర్తి అయిన వెంటనే పెనుమాక, రాయపూడి, వెంకటాయపాలెం, లింగాయపాలెం, బోరుపాలెం, అబ్బురాజుపాలెంలో ఇసుక పూడికతీతకు బోట్స్ మెన్ సొసైటీకి కేటాయింపుపై సాంకేతిక నివేదికను వారంలో అందించాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. లింగాయపాలెం స్టాక్ పాయింట్ ను నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు పెండింగ్ లో ఉన్న ఇసుక లిఫ్టింగ్ చార్జీలను తహశీల్దారు నుంచి నివేదిక అందించిన వెంటనే మంజూరు చేయాలన్నారు. పట్టా భూముల్లో ఇసుక త్రవ్వకాలకు అవసరమైన అనుమతులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.రానున్న వర్షాకాలం నేపథ్యంలో జిల్లా అవసరాలకు అనుగుణంగా స్టాక్ యార్డు లలో ఇసుక నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే. ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి డి. వెంకటసాయి, గుంటూరు ఆర్‌టిఓ శ్రీహరి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డైరక్టర్ వందనం, జిల్లా పంచాయతీ అధికారి సాయి కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, ఇ.ఇ. కేసి డివిజన్ కన్జర్వేటివ్ రవి కిరణ్, ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ ఎండి.నజీమా బేగమ్, ఆర్డిఓ కే.శ్రీనివాస రావు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన కిషోర్..

వడ్డెర యువ చైతన్యం రాష్ట్ర అధ్యక్షులుగా కుంచాల

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ వడ్డెర యువ చైతన్యం రాష్ట్ర అధ్యక్షులు కుంచాల కృష్ణ కిషోర్ ఎన్నుకున్నారు. సోమవారం మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ రాష్ట్ర కార్యాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఐదేళ్ల నుండి పనిచేసిన అధ్యక్షులు తురక రామారావుని వ్యవస్థాపన అధ్యక్షులుగా, తురక లవకుమార్‌ని గౌరవ అధ్యక్షులుగాను, కుంచాల కృష్ణ కిషోర్‌ని అధ్యక్షులుగాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కుంచాల కృష్ణ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది ఉన్న వడ్డెరలను 6 లక్షల మాత్రమే చూపిస్తున్నారు. దానివల్ల వడ్డెర జాతి ఎంతో నష్టపోతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పల్లపు శ్రీనివాస్ , మీనిగా ఆంజనేయులు, ఉప్పు మహేష్, ఉప్పు ఏడుకొండలు, వంటిపులి సుధాకర్, శ్యాము, పూర్ణచంద్ర, కొమర వెంకటేష్, తన్నీరు రాము, తదితర వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

రేపు ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పూల మార్కెట్ సెంటర్లో అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్వర్గీయ ఎన్.టి.రామారావు జయంతి వేడుకలు నిర్వహిస్తున్న అసోసియేషన్ అధ్యక్షులు షేక్ నాగుల మీరా తెలిపారు. ఈ మేరకు అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అసోసియేషన్ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో 40 మంది మహిళా టైలర్స్‌కు చీరలు జాకెట్లు, పసుపు కుంకుమలతో గౌరవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు తిరువీధుల భావన్నారాయణ, బత్తూరు రాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, ఉపాధ్యక్షులు నల్లమోలు సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి షేక్ రజాక్, అసోసియేషన్ ప్రతినిధులు తిరువీధుల సాంబశివరావు, సయ్యద్ యూనష్, పఠాన్ నాగుల్ ఖాన్, రాజోలు వెంకటసుబ్బయ్య, టి.లక్ష్మణ పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి - చేబ్రోలు : మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొన్నూరు మండలంలోని పచ్చల తాటిపర్రుకు చెందిన హేమ మణికంఠ పుట్టినరోజు సందర్భంగా నిడుబ్రోలు రైల్వే స్టేషన్ దగ్గర బ్రిడ్జి కింద ఉంటున్న పేదవారికి సోమవారం అన్నదానం చేశారు. సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన కుటుంబ సభ్యులు తాతయ్య వేంపాటి సుబ్బారావు రాజేష్ ఆంజనేయులు సర్వేశెట్టి రమాదేవికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వంతెన పునర్ నిర్మించాలని కలెక్టర్‌కు అర్జీ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకాని గ్రామం నుండి గొల్లమూడి వెళ్లే రహదారిలో గుంటూరు ఛానల్‌పై నిర్మించిన వంతెన నిర్మించి 60 సంవత్సరాలు అవ్వడంతో వంతెన శిథిలావస్థకు చేరిందని సోమవారం గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పెదకాకాని గ్రామానికి చెందిన వసంతరావు అర్జీని అందజేశారు. వినాయక చవితి సందర్భంలో ఇక్కడే విగ్రహాలు నిమజ్జనం చేస్తుంటారని, రైతులకు పంట చేతికి వచ్చే కాలంలో ధాన్యపు ట్రాక్టర్లు, అంతేకాక లారీలు ఇసుక లోడుతో రాకపోకలు సాగిస్తుంటాయని, వంతెనను నిర్మించి అర్ధ శతాబ్దం పైనే కావడంతో శిథిలావస్థలో చేరి ఆటుగా ప్రయాణం చేసేవారు భయపడ్డుతున్నారని వెంటనే కొత్త వంచ నిర్మాణం చేపట్టాలని అర్జీ అందజేశారు. కార్యక్రమంలో నాగరాజు, ఆలా శ్రీను, కొండలు, బాజీ, శివ కోటేశ్వరరావు, వెంకయ్య, భవాని శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నైటింగేల్ జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పిహెచ్‌సిలో సిబ్బంది ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నర్స్ వృత్తి చేపట్టి ప్రపంచ నర్సులకు ఆదర్శంగా నిలిచిన నైటింగేల్ 1812 మే 12వ తేదీన జన్మించారని తెలిపారు. అదే రోజు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పాటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి మాట్లాడారు. అనంతరం దుగ్గిరాల, ఈమని పీహెచ్‌సి నర్సులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ రహమాన్ డాక్టర్ సి.ఇంద్ర, స్థానికులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, కె.జోగేంద్రప్రసాద్, జెట్టి బాలరాజు, జంపాల నరేంద్ర, చుండూరు ఉమామహేశ్వర రావు, కొండపనేని రవీంద్ర, తాడిపైన శ్రీధర్, మిక్కిలినేని గాంధీ, షేక్ సుభాని, పసుపులేటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి సన్మానం

సమగ్ర కులగణతోనే సుపరిపాలన : కేసన శంకరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

సమగ్ర కులగణనతోనే సుపరిపాలన సాధ్యమని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ ప్రజలందరినీ వారి వారి కులాలతో సహా లెక్కించడంతో ఆయా కులాల జనాభా ఎంతెంత ఉంది? వారిలో ఎందరు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య-ఉద్యోగ రంగాలలో ఏ మేరకు వెనుకబడి ఉన్నారు? అనే అంచనాలు వేయడానికి ప్రభుత్వాలకు ఉపయోగపడుతుందన్నారు. దానితో దేశంలోని అన్ని కులాల ప్రజలందరినీ సమాన స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించడం, వివిధ పథకాలు - ప్రభుత్వ విధానాల ద్వారా దేశాభివఅద్ధికి దోహదమవు తుందన్నారు. “2047 విజన్” వికసిత భారత్”తో పాటు రాష్ట్రంలో “విజన్ స్వర్ణాంధ్ర” సాధనతో ప్రపంచంలోనే మరో అగ్రరాజ్యంగా భారత్ అవతరించే అవకాశాలు మెరుగవుతాయన్నారు. అనాదిగా భారత్‌లో ఆధిపత్యకుల-పెత్తందారీ వర్గాలు అణగారిన కులాల వారిని నిరంతరం అణిచివేతకు, దోపిడీకి, పీడనకు గురిచేస్తూ, వెనుకబడిన తరగతులుగా మార్చేశాయన్నారు. దేశ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాల ఫలితంగా ఎన్డీఏ ప్రభుత్వం కుల గణన చేస్తానని చెప్పడం శుభ పరిమాణమని అన్నారు.

రేపటి నుండి ఉచిత యోగా శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రజలలో యోగ పట్ల అవగాహన కలిగించేందుకు ప్రత్యేకంగా గ్రామ మండల స్థాయిలో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లుగా కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కే శకుంతల తెలిపారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఉచిత యోగా శిక్షణ తరగతుల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, సెక్రటరీ ఎం.దివ్య కుమారి, సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అడిషనల్ కమిషనర్ కె.శకుంతల విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21న నిర్వహించుకునే యోగ దినోత్సవంలో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు. గ్రామ మండల స్థాయి నుండి యోగాపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఈనెల 28వ తేదీ నుండి ఉచిత యోగ శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలందరూ పాల్గొనాలని ఆమె కోరారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ కె.శకుంతల

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

174వ రోజులకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు సోమవారం నాటికి 174వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కె.స్టీవెన్, వై. రమాదేవి ప్రారంభించారు. దీక్షలో కె.ఆంజనేయులు, కె.ఏడుకొండలు, కె.అంకమ్మ, కె.ప్రశాంత్, వి. రిబ్కా కూర్చున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేములు దుర్గారావు యూనియన్ నాయకులు స్టీవెన్ మాట్లాడుతూ సిమెంట్ కంపెనీ సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం గురవయ్య, ఎస్కే స్మైల్,ఎం ఆశీర్వాదం, టి దుర్గాభవాని, శారద,సారమ్మ, ఎం ఆశీర్వాదం, పిచ్చయ్య, లక్ష్మి, నాగేశ్వరరావు, ఎస్.కె ఇస్మాయిల్, జానీ పాల్గొన్నారు.

వైసీపీ యూత్ అధ్యక్షులుగా బెజ్జం రాంబాబు

ప్రజాశక్తి - తుళ్లూరు

వైసిపి మండల యూత్ (యువజన విభాగం) అధ్యక్షులుగా శాఖమూరు గ్రామానికి చెందిన బెజ్జం రాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, నియోజక వర్గ సమన్వయ కర్త వనమా బాల వజ్ర బాబు (డైమండ్‌బాబు)కు రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో యువత ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని చెప్పారు.

రైఫిల్ షుటింగ్‌లో కెఎల్‌యు విద్యార్థికి కాంస్య పతకం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఐఎస్ఎస్ఎఫ్ రైఫిల్ షుటింగ్‌లో ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్‌లో కెఎల్ యునివర్సిటీకి చెందిన నేలవల్లి ముఖేష్ కాంస్య పతకం సాధించినట్లు వర్శిటీ క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో 22 పాయింట్లతో ముఖేష్ ఈ పతకం సాధించాడు. కాగా ముఖేష్ నేలవల్లి కెఎల్ యునివర్సిటీలో బీ టెక్ సిఎస్ ఐటి 3వ సంవత్సరం చదువుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారది వర్మ, డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, వ్యాయామ అధ్యాపకులు విజేతలను అభినందించారు.

నేడు యోగాంధ్ర ర్యాలీ

ప్రజాశక్తి - గుంటూరు

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మంగళవారం ర్యాలీ నిర్వహిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు బృందావన్ గార్డెన్స్, ఎన్‌టిఆర్ స్టేడియం నుండి లక్ష్మీపురం మదర్ థెరిస్సా విగ్రహం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. ర్యాలీలో జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొంటారని కమిషనర్ తెలిపారు. కావున నగరంలోని యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆర్‌విఆర్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీలో బ్యాంకింగ్ రంగ సంస్థ హెచ్‌ఎస్‌బిసి నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఇటీవల 7గురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించగా, మరో నలుగురు రూ.9 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకూ 826 మంది ఉద్యోగాలు సాధించారన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సోమవారం కళాశాల యాజమాన్యం అభినందించింది. విద్యార్థులకు కళాశాల సెక్రెటరీ గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్ అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్ర మాట్లాడుతూ హెచ్‌ఎస్‌బిసి ప్రాంగణ ఎంపికల్లో సిఎస్ఈ విద్యార్థులు ఎ.సాయిదుర్గ, సిహెచ్.లావణ్య, సిహెచ్.లక్ష్మీశ్రీ, సిఎస్‌బిఎస్ విభాగంలో జి.దివ్య ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు సిహెచ్.శ్రీనివాసరావు, డాక్టర్ కె.సురేష్‌బాబు ఉన్నారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు

చలపతి ఫార్మశీలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు: లాంలోని చలపతి ఫార్మసీ కాలేజి ప్రాంగణంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో ప్రముఖ ఫార్మా కంపెనీలైన నాట్కో, హెటిరో, అరబిందో కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్‌మేళా నిర్వహించటానికి నాట్కో ఫార్మా కంపెనీ నుండి డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ రంజిత్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ యూ సుమంత్, డిప్యూటీ అసిస్టెంట్ మేనేజర్ కె.గోపికృష్ణ, హెటిరో ఫార్మా నుండి హెచ్.ఆర్ మేనేజర్ కె.సమీర్‌కుమార్, అరబిందో నుండి హెచ్ ఆర్ మేనేజర్ ఎండి ఫైసల్, సీనియర్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ కె.త్రివిక్రమ్ హాజరై ఈఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బిఎస్సీ, ఎంఎస్సీ, డిప్లొమా, డిగ్రీ విద్యార్థులు హాజరయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి 300లకుపైగా విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు వివరాలను తెలియజేశారు. నాట్కో కంపెనీ 15 మంది, హెటిరో ఫార్మాకు 30, అరబిందోకు 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను చలపతి విద్య సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు అభినందించారు.

కృష్ణసూర్యకుమార్ మేధాశక్తి ప్రశంసనీయం

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణసూర్యకుమార్‌ను సత్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు

పెద్దగా ఉన్నత డిగ్రీలు చదువుకోని పూసపాటి కృష్ణ సూర్య కుమార్ రెండు సార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం ఆయన మేధా శక్తికి, ప్రజ్ఞా పాటవాలకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. 70 సంవత్సరాల వయసులో వాట్సప్ మాధ్యమం ద్వారా తన అర్థమెటిక్ ఫార్ములాతో ఎమ్మెస్ ఎక్సెల్ షీట్ ద్వారా 10, 48, 574 గడులలో అంతే సంఖ్యలో కేవలం ఒక్క గంటలో జవాబులు వ్రాసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానము పొందటమే కాకుండా వారి నుండి ప్రశంసా పత్రం అందుకున్నారని తెలిపారు. వాట్సప్ మాధ్యమం ద్వారా తెలుగు పద్య రచనపై వందలాదిమంది తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తూ రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందాడన్నారు. ఈ సందర్భంగా పూసపాటి కృష్ణసూర్యకుమార్‌ను లక్ష్మణరావు బ్రాడీపేటలోని తన కార్యాలయంలో శాలువా జ్ఞాపికతో సత్కరించారు. కృష్ణకుమార్ త్వరలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కూడా స్థానం సంపాదించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమార్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రత్యేక శ్రద్ధతో తాను చేసిన ప్రయోగానికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ తనకు ప్రత్యేకంగా గుర్తింపు అందించిందని చెప్పారు. వాట్సప్ ఫాలోవర్స్ 58 కోట్ల మంది ఉండగా ఉచితంగా 1000 మంది ఉపాధ్యాయులకు పద్యరచనపై శిక్షణ అందించానని చెప్పారు. కార్యక్రమంలో పూసపాటి నాగమణి, యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, కళాధర్, వెలగా వినోద్, వాసుదేవ శర్మ, రాధాకృష్ణమూర్తి, ఓంకార్స్ రాము, ఏక వెంకటరామయ్య, దామరాజు రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీని పరిష్కరించాలి

కేంద్ర మంత్రి పెమ్మసాని - కలెక్టర్ గ్రీవెన్స్‌కు 222 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు అందించేది చాలా నిరుపేద కుటుంబాల వారని, ఎక్కువగా భూ సమస్యలు, స్థానిక సమస్యలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధించి అర్జీలు అందించడం జరుగుతుందని, వారు అందించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, డిఆర్‌ఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి, స్టెప్ సిఇఓ ఆర్.

అర్జీలు స్వీకరిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, కలెక్టర్

చంద్రమౌని, ఆర్డీఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 222 అర్జీలను స్వీకరించారు. పెండింగ్ అర్జీల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ జ్యోతిబసు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లుగా తిరుగుతున్నాం

మా 15 సెంట్లు భూమిని ఇంకొకరికి ఆన్లైన్ చేశారు

బాధితురాలు సామ్రాజ్యం

మాకు పొలంలోని 15 సెంట్లను వేరొకరి పేరుతో ఆన్లైన్లో ఎక్కించారని, సమస్య పరిష్కారం కోసం 9 సంవత్సరాలుగా తిరుగుతున్నామని పట్టించుకోవట్లేదని తుళ్లూరు మండలం, పెదపరిమికి చెందిన పప్పుల సామ్రాజ్యం వాపోయారు. గ్రీవెన్స్‌కి వచ్చిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కి సమస్య చెప్పుకొని, పరిష్కరించాలని కన్నీరు మున్నీరు అయ్యారు. సామ్రాజ్యం కుమార్తె విజయ మంత్రి కాళ్ళు పట్టుకొని వేడుకున్నారు. మా తాత నుండి మా అమ్మ, చిన్నమ్మ చెరొక 25 సెంట్లు భూమిని 2016 అక్టోబర్‌లో కొనుగోలు చేశారన్నారు. రిజిస్ట్రేషన్ కూడా అయ్యిందన్నారు. ఆ తర్వాత 2017లో ఆన్‌లైన్‌లో ఎక్కించుకొని, పాస్ పుస్తకం కోసం తహశీల్దార్ ఆఫీసు వెళ్లగా మీ పొలంలో 35 సెంట్లే ఉందని చెప్పారన్నారు. 15 సెంట్లు పక్కనే ఉన్న శివారెడ్డికి చెందిన పొలంలో కలిసిందన్నారు. రిజిస్ట్రేషన్ దస్త్రాల్లో మా కింద ఉన్న పొలం సంవత్సర కాలంలోనే వేరొకరి పేరుతో మారి పోయిందన్నారు. ఈ సమస్యపై ఎంఆర్‌ఓను ఎన్ని సార్లు కలిసినా పట్టించుకోవట్లేదన్నారు. కలెక్టర్ చెబితే చేయాలా అని తహశీల్దార్ అంటున్నారని అన్నారు. మా అమ్మకు కిడ్నీ ఆపరేషన్ కూడా అయ్యిందని, ఎండలో కూడా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నామని చెప్పారు. స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

వికలాంగుల హక్కు చట్టం అమలు చేయాలి

వికలాంగుల సమస్యల పరిష్కరించాలని కేంద్ర మంత్రి పెమ్మసానికి, జిల్లా కలెక్టర్‌కు విభిన్న ప్రతిభావంతుల ఆదరణ సేవా సమితి ఆధ్వర్యంలో అర్జీ అందచేశారు. బృందావన్ గార్డెన్స్‌లోని హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు విన్నవించినా పరిష్కారం కాలేదన్నారు. జిల్లాలో 2016 వికలాంగుల హక్కు చట్టం అమలు కావట్లేదన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ కార్యాలయంలోని సిబ్బంది ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. ఏడీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టును వికలాంగులకు కేటాయించాల్సి ఉండగా, ఇతరులకు కేటాయించారన్నారు.

అన్ని కార్యాలయాల్లో విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలని కోరారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై ఉన్నతాధికారులకు స్పందించాలని కోరారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 42 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్‌లు కమిషనర్ ఫోన్ ద్వారా 12 అర్జీలు స్వీకరించారు. అనంతరం కౌన్సిల్ హాల్లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి నేరుగా అర్జీలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, రెవెన్యూ వివిధ విభాగాలకు చెందిన 30 అర్జీలను డిప్యూటీ కమిషనర్లు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఈఈ సుందర్రామిరెడ్డి, బయాలజిస్ట్ రామారావు,

అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ కమిషనర్లు

మేనేజర్ బాలాజీ బాషా, విభాగాల సూపరింటెండెంట్లు, ఎస్ఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

బ్రైట్ ఎక్సెల్ భాగస్వామ్యంతో మలినేని విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధి

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో ప్రముఖ ఐటి సంస్థ బ్రైట్ ఎక్సెల్‌తో కలిసి ఐదు సంవత్సరాలుగా కొనసాగుతూ కొనసాగుతున్న భాగస్వామ్యాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రైట్ ఎక్సెల్ సంస్థ చీఫ్ సేల్స్ ఆఫీసర్ చరణ్ తాడేపల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ బ్రైట్ ఎక్సెల్‌తో కలిసి పనిచేయటం వల్ల విద్యార్థులకు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ఇంటర్వ్యూలకు అవసరమైన ప్రిపరేషన్, కార్పొరేట్ స్థాయి శిక్షణ లభిస్తుందని తెలిపారు. డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా బ్రైట్ ఎక్సెల్ ఇచ్చే శిక్షణ వల్ల విద్యార్థులు తాజా టెక్నాలజీలైన ఫుల్‌స్టాక్ డెవలప్‌మెంట్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి వాటిపై ప్రావీణ్యం సాధిస్తున్నారన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న చరణ్, కళాశాల ఛైర్మన్ పెరుమాళ్ళు

కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ దేవిరెడ్డి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, అకడమిక్ ప్రొఫెసర్ జంపని కిషోర్‌బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.శ్వేత పాల్గొన్నారు.

రూ.41కోట్ల అభివృద్ధి పనులకు జిఎంసి స్థాయి సంఘం ఆమోదం

సమావేశంలో పాల్గొన్న మేయర్, కమిషనర్, సభ్యులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో సుమారు రూ.41 కోట్లతో పలు డివిజన్లలో అభివృద్ధి పనులు నిర్వహణ కు జిఎంసి స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం జిఎంసి స్థాయి సంఘం సమావేశం మేయర్ ఛాంబర్‌లో నగర కమిషనర్ పులి శ్రీనివాసు లుతో కలిసి నిర్వహించారు. సమావేశంలో వివిధ డివిజన్లకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రతిపాదించిన 117 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయి సంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులతో చర్చించి, ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా స్థాయిసంఘం అధ్యక్షులు, మేయర్ రవీంద్ర మాట్లాడుతూ వార్డుల వారీగా జరిగే అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ ప్రకారం స్థానిక కార్పొరేటర్లకు ముందస్తు సమాచారం అందించి ఆహ్వానించాలన్నారు. శివారు ప్రాంతాలలో అభివృద్ధి పనులు నిర్వహించటకు శంకుస్థాపనలు చేస్తున్నామని, అంతేకాక ప్రజా ప్రతినిధులు, ఉన్నతా ధికారుల పరిశీలనలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో సి.సి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలకు ఆమోదం తెలిపామన్నారు. విలీన గ్రామాల్లో కూడా నూతనంగా సిసి డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక ఆమోదం తెలిపామన్నారు. సమావేశంలో స్థాయి సంఘం సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి పాల్గొన్నారు.